News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :306 | ఖమ్మం | శుక్రవారం, డిసెంబర్ 20, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# హరీశ్‌రావు ఏమైనా డిప్యూటీ లీడరా?

- ఏ హొదాతో హరీశ్ రావు మాట్లాడుతున్నారు?: కోమటిరెడ్డి
- వాడీవేడిగా కొనసాగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
- హరీశ్ రావు డిప్యూటీ లీడరా? ఎమ్మెల్యేనా? అని ప్రశ్నించిన కోమటిరెడ్డి
- కేసీఆర్ ఎక్కడున్నారని కోమటిరెడ్డి ప్రశ్న



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. హరీశ్ రావు ఏ హొదాతో ప్రశ్నలు అడుగుతున్నారని కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే ప్రశ్నోత్తరాల కార్యక్రమం మొదలయింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... అసలు హరీశ్ రావు ఎవరని ప్రశ్నించారు. డిప్యూటీ లీడరా? ఎమ్మెల్యేనా? ఏ హొదాతో మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడున్నారని అడిగారు. నల్గొండ గురించి, తన గురించి మాట్లాడే హక్కు హరీశ్ కు లేదని చెప్పారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీని పట్టించుకోలేదని విమర్శించారు. నిన్న కూడా కోమటిరెడ్డి, హరీశ్ మధ్య మాటల యుద్ధం కొనసాగిన సంగతి తెలిసిందే.

# కేటీఆర్ A1



## ఏ2గా అరవింద్ కుమార్

ఏ3గా హెచ్ఎండీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి

55 కోట్ల ప్రజాధనం అక్రమంగా చెల్లించిన కేసు

ఫార్ములా ఈ పై ఏసీబీ కేసు

ప్రారంభమైన కేసు దర్యాప్తు

రేపో, ఎల్లుండో అరెస్టుకు చాన్స్!

వివరాలు 2లో..



### కేటీఆర్ పై నమోదైన సెక్షన్ల వివరాలు

409, 120(బీ)

ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ కింద రెండు కేసులు:

13(1)ఏ 13(1)బీ

ఫార్ములా ఈ-కార్ రేస్ అంశాన్ని సభలో చర్చ పెట్టాలి

వివరాలు 2లో..

# అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం..

## కాలిఫోర్నియాలో ఎమర్జెన్సీ




అమెరికాలోని కాలిఫోర్నియా లో బర్డ్ ఫ్లూ (హెచ్5ఎన్1) కలకలం రేపుతోంది. 34 మంది ఈ వైరస్ బారిన పడడంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధిస్తూ గవర్నర్ గవిన్ న్యూసమ్ ఆదేశాలు జారీ చేశారు. వైరస్ వ్యాప్తిని అరికట్టే చర్యలు తీసుకుంటు న్నట్టు గవర్నర్ తెలిపారు. దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ డెయిరీ ఫాంలోని ఆవుల్లో ఈ వైరస్‌ను గుర్తిం చారు. వైరస్ ఒక వ్యక్తి

వివరాలు 2లో..

# రాహుల్ గాంధీపై బీజేపీ అటెంప్ట్ టు మర్డర్ కేసు!



పార్లమెంట్ ఆవరణలో బీజేపీ నేతలపై దాడి కి పాల్పడ్డారంటూ లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు కేసు పెట్టారు. రాహుల్ గాంధీపై బీజేపీ హత్యాయత్నం కేసు నమోదు చేసింది. ఈ వ్యవహారంలో రాహుల్ పై సెక్షన్ 109,115,117,125, 131, 351 కింద ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ప్రత్యేకంగా

వివరాలు 2లో..

# అల్కాపురిలో అక్రమ షట్టర్లపై పంజా విసిరిన హైడ్రా

- మార్నింగ్ రాగా అపార్ట్ మెంట్ లో అక్రమ షట్టర్ల నిర్మాణం
- గత నెలలోనే నోటీసులు ఇచ్చిన మణికొండ మున్సిపాలిటీ
- స్పందించిన షట్టర్ల సొంతదారులు
- హైడ్రాకు నివేదించిన మున్సిపల్ అధికారులు



హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు కొనసాగుతున్నాయి. తాజాగా, అల్కాపురిలోని కొన్ని అక్రమ నిర్మాణాలపై హైడ్రా పంజా విసిరింది. 'మార్నింగ్ రాగా' అపార్ట్ మెంట్ లో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన షట్టర్లను (దుకాణాలను) హైడ్రా నేడు తొలగించింది. ఈ షట్టర్లకు సంబంధించి మణికొండ మున్సిపాలిటీ అధికారులు నవంబరు 27నే నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లో షట్టర్లను తొలగించాలని

వివరాలు 2లో..

# ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తాం



ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అయితే ఓఆర్ఆర్ టెండర్లపై విచారణకు ఆదేశించడంపై తమకు అభ్యంతరం లేదని, ఆ టెండర్లు రద్దు చేసి విచారణకు ఆదేశించాలని హరీష్ రావు కోరారు.

# పోరాటాలకు సమయం ఆసన్నమయింది...

## నాయకులుగా ఎదగడానికి మీకు ఇదొక అవకాశం

- ఉమ్మడి అనంతపురం జిల్లా నేతలతో జగన్ సమావేశం
- చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్న జగన్
- చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని వ్యాఖ్య
- చంద్రముఖిని లేపడమంటే పులి నోట్లో తల పెట్టడమేనని ఆరోజు చెప్పానన్న జగన్
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మండిపాటు

వివరాలు 2లో..



# రాష్ట్ర అప్పులపై భట్టి వర్సెస్ హరీష్ రావు..

## వాడీవేడిగా నడిచిన డిబేట్..

వివరాలు 2లో..




# అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల దుమారం..

## పార్లమెంటు వద్ద తోపులాట



- కింద పడ్డ ఒడిశా ఎంపీ.. తలకు గాయం
- రాహుల్ గాంధీ నెట్టేశారంటున్న బీజేపీ
- బీజేపీ ఎంపీలు తననే వెనక్కి నెట్టారంటున్న రాహుల్
- కాంగ్రెస్ Vs బీజేపీ.. పోటా పోటీగా నినాదాలు
- అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యల దుమారం
- 2 గంటలకు లోక్ సభ వాయిదా వేసిన స్పీకర్

వివరాలు 2లో..

# యువతకు ఉద్యోగాలే లక్ష్యం...

## మంత్రి లోకేశ్ సమక్షంలో సీడాప్ కీలక ఒప్పందాలు

- మూడు ప్రధాన సంస్థలతో సీడాప్ అవగాహన ఒప్పందాలు
- నారా లోకేశ్ నివాసంలో కీలక ఒప్పందాలు
- ఉద్యోగాల కల్పనకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్న లోకేశ్



రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) 3 ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ,

వివరాలు 2లో..

# సాయిరెడ్డికి ఈడీ నోటీసులు



- విక్రాంత్‌రెడ్డి, శరత్‌చంద్రారెడ్డి, పీకేఎఫ్ శ్రీధర్-సంతానం ఎల్ఎల్‌పీకి కూడా
- కాకినాడ పోర్ట్, సెజ్‌లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్న కేసులో..
- మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు గుర్తించిన ఈడీ
- విచారణకు హాజరు కాకుండా నిందితుల సాకులు
- త్వరలో అరబిందో రియాల్టీ ఇన్‌ఫ్రా డైరెక్టర్లకూ తాఖీదులు

వివరాలు 2లో..

# కేటీఆర్ పై ఏసీబీ కేసు... ఈ-కార్ రేసింగ్ కేసులో ఏ1గా కేటీఆర్

హైదరాబాద్: ఫార్ములా %-%ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదైంది. ఆయనను ఏ1గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది ఏసీబీ. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ని ఏ2గా ఎఫ్ఐఆర్ లో పేర్కొంది ఏసీబీ. వీళ్లకు తర్వలోనే నోటీసులు అందించి విచారణ చేపట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేశారంటూ ఏసీబీ పేర్కొంది. నాలుగు నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. ఇటీవలే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్ విచారణకు అనుమతిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం విచారణ బాధ్యతను ఏసీబీకి అప్పగించింది. దీంతో ఇవాళ కేసులు నమోదయ్యాయి. ఈ వివాదంలో ఏ3గా అప్పటి హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని చేర్చారు. దీంతో పాటు ఓ ప్రైవేటు కంపెనీపైనా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ నాలుగు నాన్ బెయిలబుల్ సెక్షన్లే కావడం గమనార్హం. రేపో ఎల్లుండో ఈ కేసులో కీలకమైన వ్యక్తులను అరెస్టు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

**కేటీఆర్‌పై కేసులు ఎందుకు నమోదయ్యాయంటే..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ కోసం రూ.55 కోట్లు విదేశీ కంపెనీలకు చెల్లించారు. అయితే అప్పట్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ నిధులను విదేశీ సంస్థలకు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై గవర్నర్‌కు లేఖ రాసింది. ఏసీబీకి కూడా మున్సిపల్ శాఖ ఫిర్యాదు చేసింది. ఫార్ములా ఈ రేస్ కోసం జరిగిన బ్యాంక్ లావాదేవీలపై ఏసీబీ ఆరా తీసింది. పెట్టుబడులను రాబట్టే వ్యూహం పేరుతో గత సర్కారు హుస్సేన్ సాగర్ చుట్టూ ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేసి రాకపోకలను నిషేధించి ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించింది. ఇందుకోసం భారీగా ఖర్చు చేసింది. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో 'కీ' రోల్ లో ఉన్న ఉన్నతాధికారి అర్వింద్ కుమార్ అడ్డదారిలో ఈ ఒప్పందం చేసుకున్నట్లు తేలింది. కేబినెట్‌అనుమతి లేకుండానే రేస్ నిర్వహణకు రూ.55 కోట్లు అడ్వాన్స్ గా ముట్టజెప్పినట్లు బయటపడింది. అది కూడా ఎన్నికల కోడ్‌అమలులో ఉన్న టైమ్ లో!! కేవలం ఫోన్ల ద్వారానే ఇదంతా నడిపించారు. అత్యంత రద్దీగా ఉండే ట్యాంక్ బండ్ చుట్టూ ఐమాక్స్

సమీపంలో 2023లో కార్ల రేసింగ్ (ఫార్ములా రేస్ సీజన్ ఈవెంట్9)ను నిర్వహించారు. దీని వల్ల హైదరాబాద్ జనం నానా తిప్పలు పడ్డారు. అప్పుడు రేసింగ్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు హెచ్ ఎండీఏ రూ.20 కోట్లు, రేస్ కు ప్రమోటర్ గా ఉన్న నెక్ట్స్ జెన్‌అనే ప్రైవేట్‌ఏజెన్సీ దాదాపు రూ.150 కోట్లు ఖర్చు చేసింది. క్యాంపెయిన్ తో పాటు స్టాల్స్, సీటింగ్, స్ట్రీట్ లైట్లు.. ఇతర ఖర్చులన్నీ ఆ ఏజెన్సీ భరించింది. సీజన్ 9 ఈవెంట్‌నిర్వహణకు హెచ్ ఎండీఏ, నెక్ట్స్ జెన్, ఫార్ములా%-%ఈ కంపెనీల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. సీజన్9 నిర్వహణ వల్ల హెచ్‌ఎండీఏకు గానీ, నెక్ట్స్ జెన్ సంస్థకు గానీ ఎలాంటి లాభం రాకపోగా భారీగా నష్టమే మిగిలింది.

# రాష్ట్ర అప్పులపై భట్టి వర్సెస్ హరీష్ రావు..

# వాడీవేడిగా నడిచిన డిబేట్..

:రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చలో భాగంగా అసెంబ్లీలో వాడీవేడి చర్చ నడిచింది. రాష్ట్ర అప్పులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వర్సెస్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నట్లుగా నడిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే లక్ష కోట్ల అప్పు చేసిందని హరీష్ అన్నారు. తొలి ఏడాదిలోనే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఇదే కొనసాగితే ఐదేండ్లలో అప్పుల్లో మమ్మల్ని మించిపోతారని విమర్శించారు. భూములను కుదువ పెట్టి అప్పులు చేయాలని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారా లేదా అని ప్రశ్నించారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములను అమ్మేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు. తాము అప్పు చేశామని పదే పదే అంటున్నారని, తమ అప్పు కేవలం రూ.4.14 లక్షల కోట్లేనని ఈ సందర్భంగా అన్నారు. కరోనా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నామని, రూ.39 వేల కోట్లు కరోనా సమయంలో అప్పు తీసుకున్నామని తెలిపారు. కరోనా వల్ల, కేంద్ర వైఖరి వలన ఆదాయం తగ్గిందని, అందుకోసం కొంత అప్పు చేయాల్సి వచ్చిందని అన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం తమకు రూ.70 వేల కోట్ల అప్పు ఇచ్చిందని, అది తమ ఖాతాలో ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఇవన్నీ తీసేస్తే తాము చేసిన అప్పు కేవలం రూ.4.14 లక్షల కోట్లేనని తెలిపారు.

తాము దిగిపోయే నాటికి రాష్ట్ర ఆదాయం రూ.1.53 లక్షల కోట్లు ఉందని హరీష్ రావు అన్నారు. రెవెన్యూ రాబడి, వ్యయం పరంగా చూస్తే తాము కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే ఇచ్చామని తెలిపారు. తమ ప్రభుత్వం

రూ.2.96 లక్షల కోట్ల బడ్జెట్ రాష్ట్రాన్ని కాంగ్రెస్ కు అప్పగించామని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం 10 ఏళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ ఐదేళ్లలోనే 7 లక్షల కోట్లు మించి పోతుందని ఎద్దేవా చేశారు. అప్పులపై తాను చెప్పింది తప్పైతే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు.

**హరీష్ రావు లెక్కలను తప్పుబట్టిన భట్టీ..**

హరీష్ రావు లెక్కలను తప్పబట్టిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క. అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్ కే చెల్లిందని అన్నారు. తప్పుడు లెక్కలు చెప్పి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం కట్టిన అప్పే రూ.1 లక్షా 18 వేల కోట్లు అయితే మళ్లీ లక్ష కోట్ల అప్పు చేశామనటం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలా అడ్డగోలుగా ఖర్చు చేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో ఎప్పుడైనా లక్ష18 వేల కోట్ల అప్పు కట్టారా అని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలకు అప్పు తెచ్చుకోవడం.. దోచుకోవడం.. తినడం తప్ప ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన నాటికి రాష్ట్ర అప్పు 6 వేల కోట్లే అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. అంతకు ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై చర్చలో భాగంగా లెక్కలను వెల్లడించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అప్పులపై మాజీ మంత్రి అనేక ఆరోపణలు చేశారని, ఆర్బీఐ రిపోర్టును చూపిస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మీ స్కీంతో ఆర్టీసీని గాడిలో పెట్టామని, బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ పథకాలు అమలు చేస్తున్నామని భట్టి చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఏఏ సంక్షేమ పథకాలపై ఎంత ఖర్చు చేశారో ఆయన వివరించారు.

## పోరాటాలకు సమయం ఆసన్నమయింది... నాయకులుగా ఎదగడానికి మీకు ఇదొక అవకాశం

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ మరోసారి విరుచుకుపడ్డారు. ఆరు నెలలు కూడా తిరగకముందే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని... ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వంపై రాలేదని ఆయన అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ నేతలతో ఈరోజు జగన్ బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై మనమంతా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమయిందని జగన్ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత వైసీపీకి అనుకూలంగా మారాలంటే ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేయాలని చెప్పారు. ప్రజల తరపున మనం గొంతు విప్పాలని పిలుపునిచ్చారు. నాయకులుగా ఎదగడానికి మీకు ఇదొక అవకాశం అని చెప్పారు. మన ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి మనం ఎంతో చేశామని జగన్ చెప్పారు. అంతకంటే ఎక్కువ చేస్తానని చెప్పి ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికీ చంద్రబాబు హామీలు ఇచ్చారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. వైసీపీ హయాంలో మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని అమలు చేశామని జగన్ చెప్పారు. మేనిఫెస్టోకు పవిత్రతను తీసుకొచ్చామని తెలిపారు. కరోనా వచ్చినా, ప్రభుత్వ ఆదాయం తగ్గినా, ఖర్చులు పెరిగినా సాకులు చూపకుండా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేశామని చెప్పారు. తప్పుడు హామీలతో ప్రజలను చంద్రబాబు నమ్మించగలిగారని... జగన్ చేశారు కదా... చంద్రబాబు కూడా చేస్తారేమోనని ప్రజలు నమ్మారని... అందుకే మనం పరాజయం చెందామని అన్నారు. ఆరు నెలలు గడవకుండానే చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని చెప్పారు. చంద్రముఖిని లేపడమంటే పులి నోట్లో తల పెట్టడమేనని ఆరోజు చెప్పానని... ఈరోజు దాన్ని చంద్రబాబు నిజం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నారని... ఇప్పుడు బిర్యానీ పోయింది, పలావు కూడా పోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు పథకాలు అందడం లేదని చెప్పారు. కరెంటు ఛార్జీల రూపంలో ప్రజలపై వేల కోట్ల భారాన్ని వేశారని మండిపడ్డారు. స్కామ్ ల మీద స్కామ్ లు నడుస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని చెప్పారు.

## అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల దుమారం..

# పార్లమెంటు వద్ద తోపులాట

హైదరాబాద్:రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని, తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ..ఇవాళ పార్లమెంటు వద్ద జై భీమ్, ఐయామ్ అంబేద్కర్ ప్లకార్డులతో కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలిపారు. అదే సమయంలో పార్లమెంటుకు వచ్చిన బీజేపీ ఎంపీలు ప్రతిగా నినాదాలు చేశారు.

వారిని సభలోకి వెళ్లకుండా కాంగ్రెస్ ఎంపీలు అడ్డుకున్నారు.. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి కింద పడ్డాడు. ఆయన తలకు గాయమైంది. దీంతో ఆయనను ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు.

**రాహుల్ గాంధీ నెట్టేశారు**

గాయపడిన ఒడిశా ఎంపీ ప్రతాప్ సారంగిని రాహుల్ గాంధీ కావాలనే నెట్టేశారని బీజేపీ ఆరోపించింది. తమను సభలోకి ప్లకార్డులతో అనుమతించనందునే బయట నిరసన తెలుపుతున్నామని కాంగ్రెస్ తెలిపింది. రాహుల్ గాంధీ నెట్టేయలేదని, తోపులాటలో కింద పడ్డారని అంటోంది. కేంద్రమంత్రి అమిత్ షా మాటలను కాంగ్రెస్ నేతలు వక్రీకరించారని, చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని ఆరోపించారు.

రాజ్యసభలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై చర్చ జరపాలని కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్ లోక్ సభలో ఇవాళ వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనికి స్పీకర్ అనుమతించలేదు. సభ్యులు లోనికి వెళ్లి అమిత్ షా రాజీనామా చేయాలని, బహిరంగ క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

సభలోకి వెళ్తుంటే అడ్డుకున్నరు: రాహుల్

బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి తలకు గాయం కావడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ రియాక్ట్ అయ్యారు. " నేను పార్లమెంట్ లోకి వెళ్తున్నాను. బీజేపీ ఎంపీలు నన్ను ఆపేందుకు ప్రయత్నించారు. తర్వాత వారు నన్ను వెనక్కి నెట్టారు. కానీ నాకేం కాలేదు. కానీ సభలోకి వెళ్లేందుకు ఓ సభ్యుడిగా నాకు హక్కు ఉంది. కానీ బీజేపీ నేతలు నన్ను అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రతాప్ సారంగికి గాయమైంది" అని చెప్పారు.

## సాయిరెడ్డికి ఈడీ నోటీసులు

వైకాపా ప్రభుత్వ హయాంలో కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్ (కేఎస్‌పీఎల్), కాకినాడ సెజ్ (కేసెజ్)లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్న కేసులో నిందితులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఉచ్చు బిగిస్తోంది. కేఎస్‌పీఎల్ యజమాని కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) ఇచ్చిన ఫిర్యాదుపై ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ, ఇప్పటికే ప్రాథమిక విచారణ జరిపింది. భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు గుర్తించింది. దాని ఆధారంగా మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద అభియోగాలు మోపి, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది. కేసులో నిందితులైన వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తనయుడు వై.విక్రాంత్‌రెడ్డి, వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు, అరబిందో సంస్థ యజమాని పెనక శరత్‌చంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి నామినీ సంస్థగా పేరొందిన పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ ప్రతినిధులకు ఈడీ ఇటీవల నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

**హాజరుకాకుండా సాకులు**

ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున తాను విచారణకు రాలేనంటూ విజయసాయిరెడ్డి, అనారోగ్య కారణాల వల్ల హాజరు కాలేనంటూ విక్రాంత్‌రెడ్డి, ప్రస్తుతం విచారణకు రావటం కుదరదంటూ శరత్‌చంద్రారెడ్డి.. ఇలా ఒక్కొక్కరు ఒక్కో సాకు చెప్పి ఈడీ విచారణకు గైర్హాజరైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఈడీ మరోసారి వారికి నోటీసులివ్వనుంది. బలవంతంగా వాటాలు లాగేసుకున్న వ్యవహారంలో రికార్డుల ప్రకారం అంతిమ లబ్ధిదారైన అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రస్తుతం అరో ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్), దాని డైరెక్టర్లకూ నోటీసులిచ్చేందుకు ఈడీ సిద్ధమవుతోంది. వీరి విచారణ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనుంది. మరోవైపు, ఈ కేసులో ఏపీ సీఐడీ కూడా చర్యలు వేగవంతం చేసింది. తమ ఎదుట విచారణకు హాజరుకావాలని శరత్‌చంద్రారెడ్డికి నోటీసులిచ్చింది. తర్వాతి దశలో మిగతా నిందితులకు నోటీసులిచ్చి విచారణకు పిలిచేందుకు సిద్ధమవుతోంది.

**బలవంతంగా వాటాలు కొల్లగొట్టారు**

వైకాపా ప్రభుత్వ హయాంలో నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర మేరకు అక్రమ కేసులు పెడతామని, అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని బెదిరించి, భయపెట్టి, ఒత్తిడి చేసి కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్‌లోని రూ.2,500 కోట్ల విలువైన వాటాలను రూ.494 కోట్లకు, కాకినాడ సెజ్‌లోని రూ.1,109 కోట్ల విలువైన వాటాలను రూ.12 కోట్లకు బలవంతంగా అరబిందో సంస్థకు బదలాయించుకున్నారనే ఫిర్యాదుపై సీఐడీ ఇటీవల కేసు నమోదు చేసింది. మొత్తంగా రూ.3 వేల కోట్ల మేర దోచుకున్నారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. నేరపూరిత బెదిరింపు, మోసం, నేరానికి ప్రేరేపించడం, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర, వ్యవస్థీకృత నేరం సెక్షన్ల కింద అభియోగాలు మోపింది. ఇందులో మనీ లాండరింగ్ అంశం ముడిపడి ఉండటంతో ఈడీ రంగంలోకి దిగింది. ప్రతి ఆరోపణపై లోతైన దర్యాప్తు

## ఫార్ములా ఈ-కార్ రేస్ అంశాన్ని సభలో చర్చ పెట్టాలి

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు కావడం ఇటు తెలంగాణతో పాటు అటు ఏపీలో కూడా చర్చనీయాం శంగా మారింది. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో కేటీఆర్ ను ఏ1గా చేర్చారు. ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఏసీబీ కేసు నమోదైన సమయంలో కేటీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నారు. దీనిపై శాసనసభలో కేటీఆర్ స్పందించారు. ఏదో కుంభకోణం అన్నారుగా... ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ఈ ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని... సమాధానాలు చెప్పేందుకు తాను సిద్ధమని సవాల్ విసిరారు.

## అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం..

- మొదటి పేజి తరువాయి

నుంచి మరో వ్యక్తికి సంక్ర మించిన ఆధారాలు లభించలేదని గవర్నర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ వైరస్ బారినపడిన వారం దరూ ఆ డెయిరీ ఫాంలో పనిచేసినవారు, అక్కడికి దగ్గర్లో ఉన్నవారేనని వివరించారు. ఈ వైరస్ వల్ల సాధారణ ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది.

## రాహుల్ గాంధీపై బీజేపీ అటెంప్ట్ టు మర్డర్ కేసు!

- మొదటి పేజి తరువాయి

సెక్షన్ 109 హత్యాయత్నం కింద పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ను అవమానించారని పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాలు నిరసన తెలుపుతుండగా.. ఎన్డీయే ఎంపీలు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో జరిగి తోపులాటలో మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్రసారంగికి గాయాలయ్యాయి. రాహుల్ గాంధీ సీనియర్ గాంధీ సీనియర్ సభ్యుడు ప్రతాప్ చంద్రసారంగిని నెట్టారని బీజేపీ ఆరోపిస్తుంది. అయితే బీజేపీ ఆరోపణలను ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి.

పార్లమెంట్ ఆవరణలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్షాలపై బీజేపీ ఎంపీలు రెచ్చగొట్టడం వల్లే వివాదం తలెత్తిందని ఆరోపించారు. బీజేపీ సభ్యుడు నిషికాంత్ దూబే, సీనియర్ నాయకుడిని రాహుల్ గాంధీ నెట్టారని బీజేపీ ఎంపీలు ఆరోపిస్తుండగా.. పార్లమెంటులో ప్రవేశించడానికి వెళ్తున్న సమయంలో బిజెపి ఎంపీలు నన్ను అడ్డుకున్నారు.. నన్ను నెట్టారు, బెదిరించారని.. తాను ఎవరిని కొట్టలేదని.. నెట్టలేదని అని రాహుల్ గాంధీ అన్నారు.

## అల్కాపురిలో అక్రమ షట్టర్లపై పంజా విసిరిన హైడ్రా

- మొదటి పేజి తరువాయి

ఆ నోటీసుల్లో పేర్కొన్నప్పటికీ, ఆ షట్టర్ల సొంతదారుల నుంచి స్పందన లేదు. దాంతో, మున్సిపల్ అధికారులు ఈ విషయాన్ని హైడ్రాకు నివేదించగా, హైడ్రా రంగంలోకి దిగి ఆ షట్టర్లను కూల్చివేసింది. ఈ సందర్భంగా, అక్కడ స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. హైడ్రా సిబ్బందిని, పోలీసులను అడ్డుకునేందుకు అపార్ట్ మెంట్ వాసులు ప్రయత్నించారు. అయితే, ఆ షట్టర్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, అందుకే తొలగిస్తున్నామని హైడ్రా సిబ్బంది స్పష్టం చేశారు.

## యువతకు ఉద్యోగాలే లక్ష్యం...

- మొదటి పేజి తరువాయి

ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సీడాప్ చైర్మన్ గునుపాటి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఒప్పందాలు జరిగాయి. 2 కామ్స్ గ్రూప్, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, సెంచూరియన్ సంస్థలతో ఈ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

రాష్ట్రంలో ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్, స్వయం ఉపాధి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆదాయాన్ని పెంచడం, అదనపు ఆదాయం కల్పించడం ఈ ఒప్పందాల ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో యువతకు రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు సీడాప్ పెద్దఎత్తున స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు సీడాప్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.

సీడాప్ చైర్మన్ గునుపాటి దీపక్ రెడ్డి మాట్లాడుతూ... సీడాప్ ఆధ్వర్యాన వివిధరంగాల్లో యువతకు పెద్దఎత్తున స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సహకారంతో అమలుచేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన (డిడియుజికెవై) లక్ష్యానికి అనుగుణంగా ఎంప్లాయ్ మెంట్ ఓరియంటెడ్ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్, వీసా సపోర్టు కార్యక్రమాలను సీడాప్ అందిస్తోందని చెప్పారు.

**2కామ్స్ ద్వారా యువతకు విదేశీ ఉద్యోగాలు**

జర్మనీతోపాటు అంతర్జాతీయంగా డిమాండ్ కలిగిన వృత్తినిపుణులకు ఉద్యోగాలు కల్పించేలా సీడాప్, 2కామ్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. హెల్త్ కేర్ తోపాటు ఇతర రంగాల్లో స్కిల్డ్, అన్ స్కిల్డ్ అభ్యర్థులకు తాము విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని 2కామ్స్ గ్రూప్ సీఈఓ ప్రశాంత్ పాషియా తెలిపారు. తొలివిడతగా రాబోయే రెండేళ్లలో 2000 మంది అభ్యర్థులకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను సీడాప్ నిర్వహిస్తుంది. భాషా శిక్షణ, వీసా ప్రాసెసింగ్, విదేశీ ప్లేస్‌మెంట్ కు అవసరమైన మద్దతు 2%ఎశీఎం% సంస్థ అందిస్తుంది.

**గ్రామీణ యువత ఉపాధి కోసం సెంచూరియన్ తో ఒప్పందం**

2029నాటికి ఆంధ్రప్రదేశ్ లో 30 వేల ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు 679 మంది డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ (డీఆర్ పీ)లకు శిక్షణ ఇచ్చేలా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, సీడాప్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. డీఆర్ పీ ఉద్యోగాల కోసం అర్హత కలిగిన నిరుద్యోగ యువతను గుర్తించడం, ఎంపిక చేయడం, శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలను సీడాప్ చేపడుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో 18-35 సంవత్సరాల నడుమ వయసు కలిగిన స్కూలు, కళాశాల డ్రాపౌట్స్ ను గుర్తించి, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేలా నెల్లిమర్లలోని కట్ మ్యాప్ (సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్, ఆంధ్రప్రదేశ్), సీడాప్ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది.

స్వయం ఉపాధి-ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, దుస్తుల తయారీ, ఆటో విడిభాగాలు, డ్రాగన్ ఫ్రూట్ సాగు, స్మార్ట్ వ్యవసాయం, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాలలో ఎంటర్‌ప్రైజ్ క్లస్టర్‌లను రూపొందించి యువతకు శిక్షణ ఇస్తారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,** కొత్తగూడెంలో రామచంద్ర డిగ్రీ కళాశాలలో జరుగుతున్న సీఎం కప్ కబడ్డీ విజేతలకు డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సీ పీ ఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, స్పోర్ట్స్ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి లతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రటరీ నరేష్, జయప్రకాష్, బొబ్బల వెంకట్, వర్ధన్ మరియు జిల్లాలోని పిజికల్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేసిన సిపిఎం నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,** హైదరాబాద్ బీ హెచ్ ఈ ఎల్, కూకట్ పల్లి లకు రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరించాలని, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిలుపుతున్న ప్రైవేటు బస్సులను తీసివేపించాలని, కూనవరం, వి ఆర్ పురం, చింతూరు మండలాల ఆంధ్ర వైపు ఆర్టీసీ సర్వీసులు పెంచాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిపో మేనేజర్ తిరుపతి రావు పది రోజుల్లో రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

## అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**



**డిసెంబర్ 19 ( సీ కే న్యూస్ ) చేగుంట** అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అక్బర్ పేట మండల కేంద్రము లో ఇల్లు లేని వారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో ఇల్లు లేదని దరఖాస్తు చేసుకున్నా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వంశీ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బాల్తే వెంకటేశం, కూతురి చందు, తిప్పనబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

## బంపర్ బోల్తా పడి సింగరేణి కార్మికుడు మోల్ చందు మృతి



**సికె న్యూస్, నియోజకవర్గం డిసెంబర్ 18:**మణుగూరు సింగరేణి ఓసి 2 లో ఓబీ గుట్ట పై డంపర్ తో మట్టి డంపు చేస్తున్న క్రమంలో బంపర్ బోల్తా పడి ఈపీ ఆపరేటర్ మోల్ చందు (60) మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సింగరేణి కార్మికుడు మోల్ చంద్ కొత్తగూడెం నుండి మణుగూరు కు అప్ అండ్ డౌన్ చేస్తు విధులు నిర్వహిస్తున్నాడు. కొత్తగూడెం జెకే నుండి డిప్యూటీషన్ మీద ఇక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి నివాళులు అర్పించిన ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు రాంగోపాల్, టీబీజీకేఎస్ వెంకట్ సింగరేణి కార్మికులు ఉన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు డిపిఆర్ తయారు చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సౌండ్, లైటింగ్, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ
- ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లకు ధీటుగా భక్త రామదాసు కళా క్షేత్రాన్ని తీర్చిదిద్దాలి
- భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 19:**ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరణ చేసేందుకు డిపిఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళా క్షేత్రంలో చేపట్టిన ప్రూఫ్ లీకేజీ, మరమ్మత్తు పనులు, ఎంట్రీ కలర్ వాష్ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కళలకు,కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కు ధీటుగా తయారు చేయాలన్నారు.

భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగుపర్చడం, డయాస్ ఏర్పాటు, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు వంటి వివిధ అంశాలకు సంబంధించి హైదరాబాద్ నుంచి ఆర్కిటెక్చర్ ను పిలిపించి డిజైన్ మోడల్ రూపొందించి డిపిఆర్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, డిప్యూటీ ఇంజనీర్ మహేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ గా వెంకటేశ్వరరావు కి పదోన్నతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 19,** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న ఏ వెంకటేశ్వరరావు కి ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ.. పరిశోధన అంశాలలో ప్రొఫెసర్ ఏ వెంకటేశ్వర్లు ఎంతో కృషి చేశారని అన్నారు. డిగ్రీ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ సాధించడంలో వెంకటేశ్వర్లు తనకున్న అపారమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అటానమస్) పాల్వంచ లో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన కళాశాల ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఏ.వెంకటేశ్వర్లు.. కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నటువంటి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు ప్రొఫెసర్ గా పదోన్నతిని పొందడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా పరిశోధన అంశాలలో ప్రొఫెసర్ ఏ వెంకటేశ్వర్లు ఎంతో కృషి చేశారని డిగ్రీ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ సాధించడంలో వెంకటేశ్వర్లు గారు తనకున్న అపారమైన అనుభవం తో పనిచేశారని మరియు సారు పరిశోధనా అంశాల్లో నిష్ణాతులని తాను ఇప్పటివరకు మూడు అంతర్జాతీయ సెమినార్లో పాల్గొనడం జరిగిందని నాలుగు జాతీయ సెమినార్లను కండక్ట్ చేయడం జరిగిందని 2010 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గా అవార్డు పొందడం జరిగిందని అదే విధంగా 2017 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా అవార్డును పొందడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పది సంవత్సరముల సీనియార్టీ కలిగిన ప్రొఫెసర్గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు పేరు పొందడం జరిగిందని, తాను పబ్లికేషన్ చేసినటువంటి పేపర్లు దాదాపుగా 40 కి పైచిలుకు మరియు నేషనల్ కాన్ఫరెన్స్లో దాదాపు 50 సెమినార్లలో సార్ పాల్గొనడం జరిగిందని ఐ ఎస్ బి ఎన్ పుస్తకాలలో సారు రాసి నటువంటి రచనలు దాదాపుగా 20 పబ్లిష్ కావడం జరిగిందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఏ వెంకటేశ్వర్ల ను కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వేముల కామేశ్వరరావు సూపరింటెంట్ విజయ్ ప్రసాద్ సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ టి అరుణకుమారి డాక్టర్ శెట్టి స్వరూపా రాణి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి హారిక శివ కమలాకర్ మధు వేణు రాందాస్ తదితరులు పాల్గొన్నారు. పనిచేశారని మరియు సారు పరిశోధనా అంశాల్లో నిష్ణాతులని తాను ఇప్పటివరకు మూడు అంతర్జాతీయ సెమినార్లో పాల్గొనడం జరిగిందని నాలుగు జాతీయ సెమినార్ల ను కండక్ట్ చేయడం జరిగిందని 2010 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గా అవార్డు పొందడం జరిగిందని అదేవిధంగా 2017 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా అవార్డును పొందడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పది సంవత్సరముల సీనియార్టీ కలిగిన ప్రొఫెసర్గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు పేరు పొందడం జరిగిందని, తాను పబ్లికేషన్ చేసినటువంటి పేపర్లు దాదాపుగా 40 కి పైచిలుకు మరియు నేషనల్ కాన్ఫరెన్స్లో దాదాపు 50 సెమినార్ల లో సార్ పాల్గొనడం జరిగిందని ఐ ఎస్ బి ఎన్ పుస్తకాలలో సారు రాసినటువంటి రచనలు దాదాపుగా 20 పబ్లిష్ కావడం జరిగిందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఏ వెంకటేశ్వర్ల ను కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వేముల కామేశ్వరరావు సూపరింటెంట్ విజయ్ ప్రసాద్ సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ టి అరుణకుమారి డాక్టర్ శెట్టి స్వరూపా రాణి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి హారిక శివ కమలాకర్ మధు వేణు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రాంతంలో అరుదైన బ్రహ్మ కమలం పువ్వు

- సూర్యుడు అస్తమించాక వికసించే పువ్వు బ్రహ్మ కమలం పువ్వు.
- ఆకుని నాటిన శ్రీనివాసరావు సతీమణి శ్రీదేవికి పలువురి అభినందనలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,** చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామ పంచాయతీ లో సంవత్సరములో ఒకరోజు పూసే బ్రహ్మ కమలం పువ్వు వికసించింది. బ్రహ్మ కమలం పువ్వు పూసిన రోజే రెండు గంటల లోపె మొగ్గ లెక్క ముడుచుకుంటుంది. దీని ఆకు నాలుగు సంవత్సరాల క్రితం తీసుకువచ్చి ఆకుని నాటిన శ్రీనివాసరావు సతీమణి శ్రీదేవి. బ్రహ్మ కమలం పువ్వు వికసించడం తో చుట్టుపక్కల వారు వారింటికి వచ్చి చూసి ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రహ్మ కమలం పువ్వు సూర్యుడు అస్తమించి నాకె వికసిస్తుంది. గౌతమ్ పూర్ లో నివాసముండే సింగరేణి జీఎం ఆఫీసులో ఆఫీస్ డిప్యూటీ సూపర్డెంట్ నకిరికంటి శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తున్నరు. విరు గౌతమ్ పూర్ సీ 2-27 ఏ క్వాటర్లు నివాస ముంటారు వీరి చుట్టుపక్కల అంతా పర్యావరణతో నిండి ఉంటుంది. ఇరువురు భార్యాభర్తలు మొక్కలు అంటే ప్రాణంగా చూసుకుంటారు. ఎంతో ఇష్టంగా బ్రహ్మ కమలం ఆకును తీసుకొచ్చి నాలుగు సంవత్సరాలుగా దాన్ని పరిరక్షిస్తూ గురువారం బ్రహ్మ కమలం పువ్వు వికసించడంతో వారు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి అనేకులు చుట్టుపక్కల వారు వారి నివాసానికి చేరుకొని బ్రహ్మ కమలం పువ్వుని చూసి తరిస్తున్నారు.



## జర్నలిస్టు కుమార్తె నామకరణ కార్యక్రమం లో పాల్గొన్న మీడియా బృందం



**డిసెంబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో వాస్తవ తెలంగాణ పత్రిక రిపోర్టర్ సోమా ప్రవీణ్ కుమార్తె నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట, మీడియా మిత్ర బృందం సభ్యులు, ప్రవీణ్ కుమార్తె నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కుమార్తెను, దీవించారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ మీడియా బృందం ప్రెసిడెంట్ శ్రీనివాస్, (సీ కే న్యూస్), అన్నం మహేష్ ( సూర్యరేక), మొజామిల్ (ప్రజాప్రతినిధి), మియాపూరం రాజు (దృశ్యం ), ఎలక్ట్రానిక్ మీడియా,చిక్కుడు మహేష్ కుమార్,( 95) ఎలక్ట్రానిక్ మీడియా,సోమా వెంకటేష్( శ్రావ్య) ఎలక్ట్రానిక్ మీడియా, బృందం, పాల్గొన్నారు

## సేవలోనే సంతోషాలు చేకూరుతాయి

- చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,** సాటి మనిషి సేవ లోనే మన సుఖసంతోషాలు దాగి ఉన్నాయి అని చుంచుపల్లి మండలం విద్యాశాఖ అధికారి బానోత్ బాలోజీ అన్నారు. రుద్రం పూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవి తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం పూట అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. జమాతే ఇస్లామి హింద్ శాఖ ఆధ్వర్యంలో వారికి నెల రోజులకు సరిపడా అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జమాతే ఇస్లామి హింద్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అనేక రకాలుగా సేవ చేయడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మానవాళి మార్గదర్శి మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరణ ఇఖ్రాచదువుతో ప్రారంభం అయింది అని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా జ్ఞానాన్ని ఆర్జించడం మానకూడదు అని ప్రవక్త ముహమ్మద్ తెలిపారు. అందుకే కులమతాలకు అతీతంగా విద్యాభివృద్ధికి జమాత్ కృషి చేస్తుంది అని అన్నారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి సర్వేశ్వర రావు నేటి అల్పాహారానికి సహాయం అందజేశారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఒక విద్యార్థికి ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో లో జమాత్ సభ్యులు ముమ్మద్ షమీం , రబ్బానీ, మోలార్ ఉపాద్యాయులు గణేష్ , లక్ష్మీ, రాధ, రాజకీయ సుల్తాన వెంకటేశ్వరరావు, ఇంద్రా దేవి, దీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరం లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసుకళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.

జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడప వద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా



వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారి కి సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పనిచేసే ట్రాఫిక్ కానిస్టేబుల్ మైకులు మరియు కూలింగ్ హెల్మెట్లు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. ఇల్లందు క్రాస్ రోడ్ లో లైటింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ కాశయ్య, నేషనల్ హైవేస్ ఈ ఈ యుగంధర్, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం, డి సి హెచ్ ఎస్ రవిబాబు మరియు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సీఎం కప్ లో జిల్లా క్రీడాకారులు తమ సత్తా చాటాలి.

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19, రాష్ట్ర సీఎం కప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా బుధవారం రాత్రి కొత్తగూడెం రామచంద్ర కాలేజీ ఆవరణలో జరిగిన కబడ్డీ పోటీల్లో విజేతలకు కొత్వాల బహుమతులు అందజేశారు.

పురుషుల విభాగంలో ప్రధమ బహుమతి టేకులపల్లి మండలానికి, రెండవ బహుమతి జూలూరుపాడు మండలానికి, మహిళల విభాగంలో మొదటి బహుమతి గుండాల మండలానికి, రెండవ బహుమతి పాల్వంచ మున్సిపాలిటీ విజయం సాధించాయి.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచారని, ఇదే స్థాయిలో రాష్ట్ర క్రీడల్లో కూడా విజయం సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ పరంధామరెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి యుగంధర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, ఉండేటి శాంతివర్ధన్, పలువురు ఫీజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:తెలంగాణ మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల బాలికలు 1 లో డిజిటల్ తరగతుల నిర్వహణకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాతృత్వం

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం రాపర్తి నగర్ 1 వ డివిజన్ పరిధిలో గల మైనారిటీ జూనియర్ గురుకుల కళాశాల ఖమ్మం బాలికలు - 1 లో డిజిటల్ తరగతుల సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేక సహకారం అందించబడింది.

ఈ సందర్భంగా, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డిజిటల్ పరికరాలను విద్యార్థుల సేవలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆధునిక సౌకర్యం విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు, ఆధునిక సాంకేతికత ద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. "ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అలాగే గౌరవ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చి, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు," అని చెబుతూ పాలేరు నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చి దిద్దుతున్నారు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ అఖిల మాట్లాడుతూ, ఈ డిజిటల్ పరికరాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ సదుపాయం విద్యార్థుల స్థాయి పెంచడమే కాకుండా, వారి భవిష్యత్‌కి బలమైన పునాది వేస్తుంది," అని అలాగే ఈ ప్రారంభోత్సవం విద్యార్థులకు ఉత్తేజాన్ని అందించి, వారిలో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడింది అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్,1 వ డివిజన్ కార్పొరేటర్ తేజవత్ హుస్సేన్, అనంత రాములు, కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులుతో పాటు ప్రిన్సిపల్ అఖిల పాల్గొన్నారు.

# ఖమ్మంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏఐసిసి ఆదేశాల మేరకు %గూ×జజ రాజ% విభాగం,%గూజజ% మరియు %గూజజ% ఎస్సీ విభాగం పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా దిష్టిబొమ్మ తో ప్రదర్శనగా వెళ్లి పాత బస్టాండ్ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను..

వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి హోం శాఖ మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను....

దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డా,,బి.ఆర్.అంబేద్కర్ అంటే గౌరవం లేదు విలువలేదు రాజ్యసభలో అంబేద్కర్ను చిన్నచూపు చూడడం సిగ్గుచేటు రాజ్యాంగంపై ప్రమాణం చేసే కేంద్ర మంత్రిగా ఈనాడు మీరు చలామణి అవుతున్నారు అది మరిచి ఒక దళిత వర్గానికి చెందిన మేధావిని అవమానకరంగా రాజ్యసభలో మాట్లాడటం అనేది తగదని వెంటనే భారత ప్రజలకు క్షమాపణ చెప్పి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని మా ప్రధాన డిమాండ్ గా మేము కోరుతున్నాం...

రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమాన పరుస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారంటే మీ పార్టీకి మీకు మీ మంత్రి వర్గానికి దళితులు అంటే ఎంత చిన్నచూపో అర్థం అవుతుంది కానీ ఈనాడు అంబేద్కర్ అంటే ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాదు యావత్ భారత దేశ ప్రజల ఆకాంక్ష ఆరాధ్య దైవం అని మీరు గుర్తు చేసుకోవాలి...


ఈనాడు భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని దేవుడు లాగా అందరూ ఆరాధిస్తారు, మన భారతదేశ సంస్కృతి ఆంధ్రప్రదేశ్లో గోదావరిపై ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించిన సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాన్ని నిర్మించి ఇప్పటికి అతనిని దేవుడులాగా ఆరాధిస్తున్నారు. ఇది మన భారతదేశ సంస్కృతి అది మీరు మరిచి మోడీ జపం చేస్తూ పరిపాలనను పక్కకు పెట్టి కాలయాపన చేస్తున్నారు...

ఇండియా కూటమి సభ్యులు సభలో అంబేద్కర్ గారి గురించి మాట్లాడితే అది తప్పుగా భావించి ప్రతిపక్షాలను నీరుగార్చే విధంగా అవమానపరచటం సభను తప్పుదోవ పట్టించడం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేసి దేశ ప్రజలను అవమానిస్తున్నారు....

11 ఏళ్ల మీ పరిపాలనలో దేశానికి ఏ ఒక్క మంచి పని చేయకపోగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రాజ్యాంగాన్ని రూపుమాపటం కోసం మీరు పడుతున్న తపన దాన్ని ఖండిస్తున్న ప్రతిపక్ష నాయకులపై మీ అక్కసు బయటపడుతుంది సభ సజావుగా జరిగితే మీరు తీసుకొచ్చే తప్పుడు బిల్లులన్నీ పాస్ చేసుకోవడం కోసం సభను తప్పుదోవ పట్టించే విధంగా దేవుడైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని రాజ్యసభల అవమానపరచడం ఇది దేశానికే చీకటి రోజుగా భావిస్తున్నాను....

ఈ కార్యక్రమంలో వీరితో పాటు %గూజజ% సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు, జిల్లా జిల్లా మహిళా,మైనారిటీ,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, జిల్లా %×చీుఖజ,నాదీజ% సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, చంద్రిక,కాళంగి కనకరాజు, షేక్ వాసిం భాయ్, చంద్రగిరి నగేష్, నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్,పాషా, రాకేష్,కందుల శ్రీనివాస్, కొలిపొంగు రమేష్,చింతపల్లి రామయ్య, అన్వేష్ గౌడ్, యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని, తోళ్ళ రాకేష్,తాళ్ళ వేంకటేశ్వర్లు, కొండా శ్రీను,రాయబారపు కవిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు %గూజజ% సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు, జిల్లా జిల్లా మహిళా,మైనారిటీ,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, జిల్లా %×చీుఖజ,నాదీజ% సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, చంద్రిక,కాళంగి కనకరాజు, షేక్ వాసిం భాయ్, చంద్రగిరి నగేష్, నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్,పాషా, రాకేష్,కందుల శ్రీనివాస్, కొలిపొంగు రమేష్,చింతపల్లి రామయ్య, అన్వేష్ గౌడ్, యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని తొళ్ళ రాకేష్ తాళ్ల వెంకటేశ్వర్లు కొండా శ్రీను రాయబారపు కవి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వలిగొండ మోడల్ స్కూల్ ఘటన పై నిజ నిర్ధారణ కమిటీ వేసి కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలి. ఏ ఐ ఎస్ ఎఫ్



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 19.వలిగొండ మండలం లోని లోతూకుంట ఆదర్శ పాఠశాల లో సందర్శించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ వలిగొండ మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు గురువారం రోజు ఉదయం రాగిజావ తాగే సమయంలో ఇంకా ఎంతసేపు తాగుతారని విద్యార్థుల పట్ల కిరాతకంగా ప్రవర్తిస్తూ చేతులపై కొట్టడంతో విద్యార్థులకు చేతులు విరగడం జరిగిందని ఘటనకు కారణమైన వారి పై నిజ నిర్ధారణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లా విద్యాధికారి తో ఫోన్ లో మాట్లాడితే ఘటన సంబంధించి ఆదర్శ పాఠశాల డైరెక్టర్ కి పంపించమని చెప్పారని ఆయన తెలిపారు జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి ఘటన పై చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా విద్యార్థులకు పూర్తిగా నయం అయ్యే వరకు ప్రభుత్వమే చికిత్స అందించాలని కోరారు

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంక్షేమ హాస్టళ్లపై ఆదర్శ పాఠశాలలపై మరియు గురుకుల పాఠశాలలపై నిరంతరం జిల్లా కలెక్టర్ , ఉన్నతాధికారుల పర్యవేక్షణ జరగాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు సాయి కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బూడిద సాయి చరణ్, వంశి తదితరులు పాల్గొన్నారు

# పరిహార అడవుల పెంపకంపై అధికారులు దృష్టి సారించాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పరిహార అటవీ పెంపకంపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష



ఖమ్మం, డిసెంబర్- 19,సీ కే న్యూస్ :పరిహార అటవీ పెంపకంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అటవీ, రెవెన్యూ అధికారులతో పరిహార అటవీ పెంపకం, అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీయేతర అవసరాల కోసం మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అడవుల పెంపకం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 1500 హెక్టార్ల అటవీ భూమి డైవర్షన్ కు గురయ్యిందని ఆయన తెలిపారు. అటవీ భూమిని అసైన్డ్ పట్టాల పంపిణీ చేసిన వివరాలు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సరిచూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు అటవీ భూములు పోనూ, గుట్టలుగా అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలన్నారు. అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

అడవుల సంరక్షణ కు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోడు భూములలో పంట కోతల తర్వాత వరి కొయ్యలు, పంట అవశేషాలు తగులబెట్టడం వల్ల అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు కలెక్టర్ అన్నారు. మండల స్థాయిలో ఎంపిడివో, తహసీల్దార్, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు, అటవీ అధికారులు సమావేశమై పంట కోతల తర్వాత తగులబెట్టకుండా వుండేలా పోడు రైతులకు అవగాహన కల్పించే కార్యాచరణ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో క్షేత్ర సందర్శన చేసి, పోడు రైతులకు పంట అవశేషాలు, వరి కొయ్యలు తగులబెట్టడం తో నష్టాలపై చైతన్య పరచి, అలా చేస్తే చట్ట ప్రకారం తీసుకొనే చర్యలపై అవగాహన కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, ఎఫ్ఆర్వో లు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలి



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 19.పార్లమెంటు సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచినందుకు నిరసనగా మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రాస్తారోకో నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ బద్ద పదవిలో ఉండి అంబేద్కర్ నే అవమానపరిచిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని పలువురు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, సీనియర్ నాయకులు సల్వాద్రి రవీందర్, నీలం నరేందర్, సల్వాద్రి నరసింహ, చిరంజీవి, ప్రణయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** బంజారా భవన్ లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ – ఖమ్మం జిల్లా కమిటీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరుపనైనది . ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు , ఎక్స్ ఎమ్మెల్సీ వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు సపావత్ రాములు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . కార్యక్రమానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు ధారావతు రామ్మూర్తి నాయక్ అధ్యక్షత వహించినారు . ఈ కార్యక్రమంలో అమర్ సింగ్ పవర్ , కిషన్ సింగ్ , జర్పుల భీముడు నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ , బానోతు రాజు నాయక్ , తేజావత్ శివాజీ , తేజాతు పంతులు నాయక్ , తేజాతో అగ్గిరాం నాయక్ , బానోతు చంద్రం నాయక్ , బానోత్ తారాబాయి , అరుణ బాయి , వెంకటరామ్ నాయక్ , ఫుల్ సింగ్ నాయక్ , శోభ నాయక్ , బాబు నాయక్ , కోటేశ్వరావు నాయక్ , సేవాలాల్ సేన అధ్యక్షులు కిషన్ నాయక్ , శ్రీకాంత్ నాయక్ , కీమా నాయక్ , అజ్మీర , అశోక్ నాయక్ , నాగేష్ నాయక్ , వాసు నాయక్ , హుస్సేనాయక్ , రఘు నాయక్ , వెంకట నాయక్ , బద్రు నాయక్ , గొరీలు పాడు తండా మాజీ సర్పంచ్ బాబు నాయక్ , మంగ్లీ బాయి , కాంతి భాయి , బంజారా సోదరి సోదరులు పాల్గొన్నారు .

## పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందజేసిన స్పోర్ట్స్ ఆఫీసర్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,** సీఎం కప్ 2024 లో భాగంగా 16వ తేదీన భద్రాచలం సిటీ స్టైల్ సెంటర్లో నిర్వహించిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన భద్రాద్రి జిల్లా క్రీడాకారుల కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరందరామి రెడ్డి రామచంద్ర డిగ్రీ కళాశాల లోని మైదానంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయి క్రీడాకారులకు పతకాలు అందజేశారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను స్పోర్ట్స్ ఆఫీసర్ పరావంద రామిరెడ్డి అభినందించారు. ఈ జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27 నుంచి జనవరి రెండు వరకు హైదరాబాదు లో నిర్వహించే సీఎం కప్ 2024 లో స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో ఆడటానికి ఎంపిక అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధరామి రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి జిల్లా కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) మరియు సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు మరియు క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నయా బజార్ పాఠశాలకు జేఐహెచ్ స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం డిసెంబర్ 19 :** స్థానిక నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న సుమారు 500 మంది ఇంగ్లీష్ ,ఉర్దూ మీడియం విద్యార్థులకు గురువారం జమాతే ఇస్లామీ హింద్( జే ఐ హెచ్ ) ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులనూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి మాట్లాడుతూ చదువు చదివే సమాజ అభివృద్ధికి మూలం అని అలాంటి చదువు పేదరిక అడ్డుకారాదని విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఊరికి పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. అనంతరం ఆక్స్ ఫోర్డ్ ప్రిన్సిపాల్ జాఫర్ మతీన్ మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులు ని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ప్రయోజకులు కావాలని కోరారు. విద్యార్థులు చిన్నతనం నుండి పెద్దలను గౌరవించడం పిల్లలను ప్రేమించడం అలవాటు చేసుకోవాలని అన్నారు. చివరిగా జే ఐ హెచ్ జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేయడం అసమానతల రూపుమాపే క్రమంలో ఒక ప్రక్రియగా అభివర్ణించారు. అన్నదానం వలె విద్య దానం తరహాలో ఈ దానం కూడా అత్యంత విలువైనదని తెలిపారు. నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థిని , విద్యార్థులు సుఖ సంతోషాలతో తమ ఉన్నత చదువులను కొనసాగించు కునేందుకు చేయుతా అందించే దిశగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మానవతా దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని ఇతరులు కూడా ఇదే విధమైన సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మనం చేసే మంచి పనుల ద్వారా మనకు మంచే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి , ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ , ఎజాస్ , స్టాఫ్ సెక్రటరీ సురేష్ , జమాతే ఇస్లామీ హింద్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి వైద్యం పేదలకు చేరువ చేయాలి.



- ఏజెన్సీ ప్రాంతంలో ఆస్పత్రి ఏర్పాటు అభినందనీయం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,**కొత్తగూడెంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు పేదలకు చేరువ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని గణేష్ టెంపుల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ప్రైవేట్ ఆస్పత్రిని గురువారం అయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని సౌరకార్యాలు ఉన్న ఆస్పత్రులు అందుబాటు లో లేకపోవడంతో అత్యవసర పరిస్థితిలో రోగులు హైదరాబాద్, ఖమ్మం వంటి నగరాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు తమ సేవలను మెరుగు పర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధనార్జనకు కాకుండా సేవా దృక్పథంతో వైద్య శాలలు కొనసాగించాలని సూచించారు. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా వున్నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదిత్య ఆస్పత్రిని నెలకొల్పి పేదలకు వైద్యసేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సర్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్ రావి మమత, కౌన్సిలర్లు, నాయకులు, వైద్యులు ప్రవీణ్, కృష్ణ ప్రసాద్, నాగరాజు, కోనేరు చిన్ని, విజయ్, సత్యనారాయణ చారి, పిడుగు శ్రీను, రవీందర్, మసూద్, రజాక్, కాసుల వెంకట్, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికల విధానాన్ని వ్యతిరేకిద్దాం...




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** రౌండ్ టేబుల్ సమావేశం– సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ
మతోన్మాద బీజేపీ పార్టీ జమిలి ఎన్నికల విధానాన్ని తీసుకురావడానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వ్యతిరేకిస్తుంది పార్లమెంట్లో ఆమోదం పొంది రాజ్యసభకు ఆమోదం కోసం చూస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు స్పర్శ అధ్యయన వేదిక వ్యవస్థాపకులు కాకి భాస్కర్ అన్నారు జమిలి ఎన్నికల విధానాల వల్ల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు, ప్రశ్నించే గొంతులకు భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే అదేవిధంగా మనువాద సిద్ధాంతాన్ని ఈ దేశంలో ప్రత్యక్షంగా ప్రవేశపెట్టడానికి చేస్తున్న కుట్రలో భాగంగా ఒకే ఎన్నిక ఒకే దేశం ఒకే భాష పేరిట మనువాద బ్రాహ్మణ సిద్ధాంతాన్ని పేద బడుగు, బలహీన, అట్టడుగు సామాజిక వర్గాల ప్రజలపై దాడికి పూనుకున్నారు ఇది దేశ పౌరులపై, వారి స్వేచ్ఛపై ప్రత్యక్షమైన దాడి తప్ప మరొకటి కాదని వారన్నారు ముస్లిం మైనారిటీ ప్రజలపై దాడులకు పూనుకునేందుకు వారిని బలి పశువులుగా మార్చేందుకు భాగంలో కుట్రగా జమిలి ఎన్నికల విధానాన్ని దేశంలో ప్రవేశపెట్టడానికి బిజెపి ఫాసిస్టు విధానాలను తీసుకువస్తున్నారని కేంద్రంపై మండిపడ్డారు సనాతన ధర్మం పేరిట పాఠ్యాంశాల్లో విద్యార్థుల మెదల్లో విషపూరిత పురాతన అశాస్త్రీయ భావజాలాన్ని ముందుకు తీసుకొస్తున్నారు ప్రజలను కట్టు బానిసలుగా మార్చి ఎందుకు అనేక ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు ఆహారం,వేష ధారణ , ఆలోచన విధానం పై భౌతికంగా దాడి చేస్తున్నారు ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే తప్ప ప్రజలకు మేలు చేసే విధానాలకు కాదు అని వారు హెచ్చరించారు భిన్న జాతులు భిన్న సంస్కృతులు అలౌకిక రాజ్యాంగ ఏర్పడ్డ భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలో బిజెపి తన కార్యచరణ రూపొందించుకుందని వారి విధానాలను మార్చుకొని ప్రజాస్వామ్య స్వేచ్ఛకై పౌరుల భావ ప్రకటనకు భంగం కలగకుండా వారి విధానాలు ఉండాలనివారు అన్నారు. అమిత్ షా పార్లమెంట్ లో బహిరంగంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిరంతర ఆఫీస్ నుంచి కృష్ణ హాస్పిటల్ సెంటర్ వరకు ప్రదర్శన జరిపి అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు జితేందర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నరసింహారావు , జర్నలిస్ట్ చిర్ర రవి, %భూజీూజ% నాయకులు విజయ్మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి జిల్లా కార్యదర్శి వై జానకి న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి పాముల మోహన్ రావు జిల్లా అధ్యక్షులు షేక్ సుభాన్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జి మస్తాన్ పార్టీ జిల్లా నాయకులు వై ప్రకాష్, వి వి రావు, బి నాగరాజు, పుల్లయ్య, లింగయ్య, రంగుల శ్రీను, గంగమ్మ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## హెూంమంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలి

- రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
- జాంబవ వారసులం




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, డిసెంబర్ 19 :** పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని జాంబవవారసులం సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
"జాంబవవారసులం" సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన చట్టం, హక్కుల ద్వారా రాజకీయాల్లోకి ఆపై అధికారంలోకి వచ్చి మంత్రి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్ నే చులకన చేసి మాట్లాడుతూ... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దుతున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యాఖ్యలతో మోడీ దళితుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని కపట నాటకాలు ఆడుతూనే తన సహచర మంత్రులతో మనువాద వ్యక్తులతో విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పట్ల, దళితుల పట్ల బీజేపీ పార్టీకి, ఆ పార్టీ నేతలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని విమర్శించారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అవపోషన పట్టి భారత రాజ్యాంగాన్ని రచించి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందడానికి అంబేద్కర్ కారకుడయ్యాడని కొనియాడారు. ప్రపంచ దేశాలు విశ్వజ్ఞానిగా అంబేద్కర్ ను కొనియాడుతున్నారని తెలిపారు. అటువంటి అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హెూం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని అన్నారు. లేనియెడల దశలవారిగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మరికంటి కన్నారావు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్రా ఉపేంద్ర సాహు, దళిత బహుజన నాయకుడు జక్కుల రాజేష్, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపల అంబేద్కర్, కేదాస్ కృష్ణ, నెమలి కిషోర్, మాతంగి అనిల్, వూటుకూరి నాగేశ్వరరావు, వరకాల నాగరాజు, తోళ్ల శ్రీను, కంభంపాటి రాజారత్నం, మహిళా సంఘం నాయకురాలు మామిడాల ఝాన్సీ, కాంపాటి ప్రభుదాస్, పల్లెపొంగు విజయ్, పరిమల రాము, మట్టే నగేష్, నేలమర్రి రామారావు, తప్పెట్ల భాస్కర్, కోట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాఘవులకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ /డిసెంబర్ /19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుచ్చకాయల రాఘవులు ఇటీవల మరణించారు. ఆయన దశదినకర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, యల్లంకి వెంకటేశ్వరరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామస్తులు గుమ్మా వలరాజు, బొంతు వేణు, అలవాల దావీదు, తాళ్ల ఆగస్టిన్ తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ , సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**సుశ్రుత గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎస్ ఐ కృష్ణయ్య మాట్లాడుతూ డ్రగ్స్ , సైబర్ నేరాలపై గ్రామీణ వైద్యులు , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు . అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ , వీడియో కాల్ గాని వస్తే మీరు మీ యొక్క పూర్తి సమాచారం ఇవ్వొద్దు అని అలా మీరు ఇస్తే మీ యొక్క డేటా చోరీ అయి మీ బ్యాంక్ బాలన్స్ ఖాళీ అయిపోతాది అని అన్నారు . డ్రగ్స్ , మాదక ద్రవ్యాలు లపై మీరు కూడా నిఘా పెట్టాలని సుశ్రుత గ్రామీణ వైద్యులను కోరారు . నిత్యం మీ దగ్గరకు వివిధ రోగాలతో కొత్త , పాత వ్యక్తులు వస్తూ పోతూ వుంటారు ఆలా వచ్చి పోయే వారిలో మీకు ఎవరన్నా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు . డ్రగ్స్ , సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరారు . యువత చెడు దారి పట్టకుండా మంచి మార్గంలో నడవడానికి వారికి అవగాహన సదస్సులు గ్రామాలల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . అపరిచిత వ్యక్తుల స్మార్ట్ ఫోన్ నుంచి మీకు లింక్స్ , మెసేజ్ లు వస్తే ఓపెన్ చెయ్యొద్దు , ఓ టి పి లు వస్తే వాటిని చెప్పొద్దు అని అన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి గుర్రం మల్లేష్ , సుశ్రుత గ్రామీణ వైద్యులు అచ్చయ్య , దేవదాస్ , లక్ష్మణ్ , నరేందర్ , ఆర్తి మహర్షి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

## నిరుపేద కుటుంబ వివాహానికి ఆర్థిక సహాయం అందజేత మంచికట్ల శ్రీనివాస్



**డిసెంబర్ 19 (సి.కె న్యూస్)**చేగుంట : చేగుంట మండల కేంద్రంలో ఓనిరుపేద కుటుంబానికి చెందిన ఎండి మౌలానా, మనుమరాలు వివాహానికి చేగుంట గ్రామ మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ తన వంతుగా సాయం ఆ నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల పొరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి మురారి రవి ఎండి నజీర్ ఎండి షాదుల్లా గుండవైన సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికులందరికీ 5000 బోనసు హైపవర్ వేతనాలను చెల్లించాలి.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 19** సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయల బోనస్ ను చెల్లించాలని ఏబీసీసీ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్కు హైదరాబాదులో గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జే సీతారామయ్య ఎండి రాసుద్దిన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి అనురాధ ఎం శ్రీనివాసులతో కూడిన ప్రతినిధి వర్గం జనక్ ప్రసాద్తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో అన్ని విభాగాల. లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ 5000 రూపాయల బోనస్ ను వెంటనే చెల్లించాలి. సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలి.ఓబీ డ్రైవర్లకు ఆపరేటర్లుగా గుర్తించాలి.రక్షణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలి.ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాన్ని ఆదుకోవాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. సింగరేణిలో 2013 నుంచి అమలు చేయాలని జేబీసీసీఐ నిర్ణయించిన హైపర్ వేతనాలను చెల్లించాలి.లేదా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం సింగరేణిలో అమలు చేయాలి. అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్,బోనస్, సెలవులు,యూని ఫామ్,8 గంటల పని,హాస్పిటల్ తదితర సౌకర్యాలను అమలు చేయాలి.సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయాలి.సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులను,కన్వినెన్స్,ఔట్ సోర్సింగ్ వాహనాల డ్రైవర్లను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి సింగరేణిలో అమలుజరుగుతున్న వేతనాలు, సౌకర్యాలని అమలుచేయాలి. సింగరేణి వ్యాప్తంగా రైల్వే సైడింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ చట్టబద్ధ హక్కులను అమలు చేయాలి.గనులు ఓపెన్ కాస్టుల వల్ల భూములు,ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పర్మినెంటు ఉద్యోగం కల్పించాలి.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఈ రాజేందర్ నాయకులు మంగీలాల్ కర్రీ వాసు చారి మేకల రామన్న తదితరులు పాల్గొన్నారు.

## అవును, భారతదేశానికి అంబేద్కర్ దేవుడే

-కట్టెల లింగస్వామి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 19:**బ్రహ్మణీయ మనువాద నిచ్చెనమెట్ల కులవ్యవస్థతో అస్తవ్యస్తమైన ఈ భారతదేశాన్ని చక్కదిద్ది, భారతీయుల తలరాతను మార్చిన నిజమైన దేవుడు అంబేద్కర్ గారే అని సామాజిక ఉద్యమకారుడు, దళిత, బహుజన విద్యావంతుల వేదిక నాయకులు కట్టెల లింగస్వామి అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బుధవారం నిండు పార్లమెంట్ లో దేశ హోంమంత్రి అమిత్ షా డా,, బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని ఆయన అన్నారు. దీనికి అమిత్ షా ఖచ్చితంగా క్షమాపణ చెప్పాల్సిందే, ఆయనను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాల్సిందే అని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగం పై నమ్మకం లేని మనువాద మద్దతుదారుడు, గుజరాత్ మారణ కాండ నిందితుడు ఇలా కాకుండా ఇంకెలా మాట్లాడగలడు అని అతని ఎద్దేవాచేశారు. బీజేపీ ప్రభుత్వం భారతదేశంలో మనువాదాన్ని అతి తొందరగా ఆచరణలో పెట్టాలని చూస్తున్నదనడానికి నిదర్శనమే కేంద్ర హోంమంత్రి మాటలు అని ఆయన అన్నారు. ఈ దేశంలో ఉన్న కోట్లాది మంది ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీల ప్రజలకు జై భీమ్ అనే నినాదం గొప్ప శక్తిని నింపే టానిక్ అని ఆయన అన్నారు. అమిత్ షా కి ఇలా మాట్లాడే హక్కు ఇచ్చింది కూడా అంబేద్కర్ అని ఆయన అన్నారు.

అంబేద్కర్ ని సాక్షాత్తు ఈ దేశ హోంమంత్రే ఇలా అవమానిస్తే, ఇగ దేశంలో ప్రజాస్వామ్యం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. అమిత్ షా ని వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఓపేద ముస్లిం కుటుంబ వివాహానికి ఆర్థిక సహాయం అందజేత మంచికట్ల శ్రీనివాస్

**డిసెంబర్ 19 (సి.కె న్యూస్),చేగుంట** : చేగుంట మండల కేంద్రంలో ఓనిరుపేద కుటుంబానికి చెందిన ఎండి మౌలానా, మనుమరాలు వివాహానికి చేగుంట గ్రామ, మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ తన వంతుగా సాయం ఆ నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. వారు మాట్లాడుతూ గత 2019 పంచాయతీ ఎన్నికల్లో చేగుంట గ్రామ ప్రజలు సర్పంచ్ గా నాకు అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు, నా చేగుంట గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు నాపై ఉన్నంతవరకు పేద ప్రజలకు అండదండగా నిలుస్తనని వారికి నా వంతు సహాయ సహకారాలు అందించడంలో నాకు సంతోషం, నా చేగుంట ప్రజలే నా కుటుంబమని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల పోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, మురారి



రవి, ఎండి నజీర్, ఎండి షాదుల్లా, గుండవైన సురేష్, తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ పై కేసు నమోదు హేయమైన చర్య.



- ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది
- బి ఆర్ ఎస్ నేతల పై బనాయించిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలి.
- మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,** కొత్తగూడెంలో గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చ లేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెర లేపారని ఇందులో భాగంగానే బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు. తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారంతో అయన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని విజ్ఞులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోబోరని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వెంటనే ఆయనతో పాటు బిఆర్ఎస్ నేతలపై పెట్టిన తప్పుడు కేసులు విరమించుకుని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పార్టీ నేతలు కార్యకర్తలు విశ్రమించబోరనీ స్పష్టం చేశారు... ప్రజాస్వామ్య వాదులు ఇటువంటి అప్రజాస్వామిక విధానాలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు..

# వంద రోజుల్లో అభివృద్ధి చేస్తా.

**– ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కేఏ పాల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,** మణుగూరు మండల పరిధిలోని పగిడేరు గ్రామ పంచాయతీలో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్ గురువారం పర్యటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ కర్నే లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీ తరఫున తమ అభ్యర్థిని నిలబెట్టుటల కు గ్రామాలను సందర్శించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగానే మణుగూరు మండల పరిధిలోని పగిడేరు గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ లోని మంచి సర్పంచ్ అభ్యర్థిని గ్రామస్తులు ఎన్నుకొని తమ పార్టీ తరపున గెలుపొందుటకు సన్నాహం చేయాలని గ్రామస్తుల సూచన మేరకే తమ పార్టీ అభ్యర్థిని నియమిస్తానని పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గెలుపొందిన 100 రోజుల్లోనే తన సొంత పెట్టుబడితో ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్ అన్నారు.



## అన్నప్రాసన కార్యక్రమానికి హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**తల్లాడ డిసెంబర్ 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** :తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో లకావత్ వంశీ శ్రీమతి కల్పన దంపతుల కుమారుడు శ్రీరామ్ అన్నప్రాసన కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు . ఈ కార్యక్రమంలో తూము నరసింహారావు, కటికి కిరణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ కుమార్, భూక్య అంజయ్య, బుచ్చిబాబు, జమాల్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ రాఘవులకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్



**తల్లాడ డిసెంబర్ 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుచ్చకాయల రాఘవులు ఇటీవల మరణించారు. ఆయన దశదినకర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు గోవిందు నరసింహారావు, బొంతూ వేణు, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకోబ్ పాషా తదితరులు ఉన్నారు.

## భారతదేశ ప్రజాస్వామ్యంలో ఓటింగ్ పద్ధతి




**సి కె న్యూస్ డిసెంబర్ 19 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** ప్రజాస్వామ్యంలో ఓటింగ్ సరళిని నేర్పిన మాదిరి ఎన్నికలు ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 'స్కూల్ స్టూడెంట్ క్యాబినెట్' కోసం విద్యార్థుల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని పెంపొందించేందుకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన మాదిరి ఎన్నికలు నిర్వహించారు .సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో, గత పది రోజులుగా విద్యార్థి అభ్యర్థుల ఎంపిక ,నామినేషన్ పత్రాల స్వీకరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, పోటీలో నిలిచిన అభ్యర్థులచే పాఠశాల,విద్యార్థుల అభ్యున్నతికి వారు ఏమి చేస్తారో ప్రత్యక్షంగా ఎన్నికల నిర్వహణ ,కౌంటింగ్, గెలిచిన అభ్యర్థులకు ఫలితాల ప్రకటన లాంటి వివిధ దొంతరలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అర్థమయ్యేలా తర్ఫీదును ఇచ్చారు.ఈ మాదిరి ఎన్నికలలో సిద్దు పదవ తరగతి ,కార్తీక్ 9వ తరగతి ,మనోజ్ 8వ తరగతి వరుసగా మొదటి మూడు స్థానాల్లో ఓట్లు సాధించి, స్కూల్ స్టూడెంట్ క్యాబినెట్ కు ఎన్నికయ్యారు . తదనంతరం జరిగిన ముగింపు సమావేశంలో ఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజ, రాజమ్మ, కిరణ్ మై ఎన్నిక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎన్నికల సరలిని ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతను ,ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం ఎలా పరిడవిల్లుతుందో సమాజ అభివృద్ధిలో విద్యార్థులుగా మీ భాగస్వామ్యం ఏమిటి అనే విషయాల విద్యార్థులకు ఉపాధ్యాయులు మాధురి ఎన్నికల సమీక్ష సమయంలో తెలియజేశారు

## ఆర్టీసీ సమస్యలపై, మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే కోరం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 19** :తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం హైదరాబాద్ లో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి ఇల్లందు బస్ డిపోకు నూతన బస్సులను కేటాయించాలని తద్వారా నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాలకు సైతం బస్సు రవాణా,కార్గో వంటి సర్వీసులను మరింత వేగవంతం చేసి,గిరిజనులకు సైతం సులభతరం రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ సౌకర్యం కల్పిస్తే ప్రజా పాలనలో ప్రజల ప్రభుత్వం, ప్రజల కోసం పనిచేస్తుందని బస్సు సౌకర్యాలను ఎప్పుడు లేని విధంగా గిరిజన ప్రాంతాలకు బస్సు రవాణా కల్పిస్తే ప్రజలలో మన ప్రభుత్వంపై ఎనలేని నమ్మకం ఏర్పడుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు .ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి,మూల మధుకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రాఘవులకు నివాళు లర్పించిన సెక్రటరీ వెంకటేశ్వర్లు



**తల్లాడ /డిసెంబర్ /19,సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుచ్చకాయల రాఘవులు ఇటీవల మరణించారు. ఆయన దశదినకర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం గ్రామ సెక్రటరీ వెంకటేశ్వర్లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామస్తులు గుమస్తా రమేష్ తదితరులు ఉన్నారు.

# స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి కురుమూర్తి



**పెబ్బేరు డిసెంబర్19 (సి కే న్యూస్)**రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలని,అత్యధిక జనాభా ఉన్న బీసీ విద్యార్థుల విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి కురుమూర్తి అన్నారు. ఈ సందర్భంగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. పక్క రాష్ట్రం అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్లు 20వేల రూపాయలు అందిస్తుందని,కర్ణాటక ప్రభుత్వం 15వేల రూపాయలు అందిస్తుందని, మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 5,500 రూపాయలు ఇస్తున్నారని, ఇలాంటి ఇబ్బందుల్లో విద్య ఎలా ముందుకు సాగుతుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ పెంచాలని వారు కోరారు.స్కాలర్షిప్ విడుదలలో విద్యార్థుల సర్టిఫికెట్స్ కి సంబంధం లేకుండా అందించాలని వారన్నారు.ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కలెక్టర్ వారు కోరారు.కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు కౌసల్య అంజి,గొడుగు బాలరాజు,కాశిం,కృష్ణ,గిరి రాజా చారి పాల్గొన్నారు

# మున్సిపల్ పాలకవర్గ నిర్లక్ష్యంతో ప్రకృతి వనం ధ్వంసం చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం డిమాండ్



**పెబ్బేరు డిసెంబర్19 (సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో జర్నలిస్ట్ కాలనీలో గత ప్రభుత్వం మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం (ట్రీ పార్క్) మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా బుధవారం రాత్రి పాక్షికంగా ధ్వంసం చేశారు.పక్కనే చేపట్టిన ప్రకృతి వనం ఫెన్సింగ్ విరిగిపోయింది. మొక్కలు,నీటి తొట్టి ధ్వంసమయ్యాయి.ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాల్లో పార్కు నిర్వహణ చూడాల్సిన అధికారులు, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు పట్టించుకోకపోవడం లేదని పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు,అఖిలపక్షం నాయకులు మండిపడుతున్నారు.ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పెబ్బేరు పట్టణ అఖిలపక్ష నాయకులు పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,దయాకర్ రెడ్డి బూరమోని రాములు, కౌన్సిలర్లు అక్కమ్మ,ఎల్లస్వామి, నాయకులు ఎండి షకీల్,బీరం రాజశేఖర్ రెడ్డి,శివ సాయి,శివ ప్రభ తదితరులు పాల్గొన్నారు

## పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిళ్ళ లో 1లక్ష గడ్డి వాము దగ్ధం.....



**(సి కే న్యూస్)**ప్రమాదవశాత్తు గడ్డి వాము దగ్ధమైన ఘటన పెబ్బేర్ మున్సిపాలిటీ చెలిమిళ్ళ గ్రామంలో చోటుచేసుకుంది.కావాలనే పని గట్టి చేశారని ఆవేదనకు గురి అయిన చెల్లిమిల్ల బాధితుడు కర్ణకర్ గౌడ్... శుక్రవారం రాత్రి 12.30.గంటల సమయంలో గడి వాము దగ్ధం అవడం చూసి స్నేహితుల సాయంతో 101 ఫైర్ కాలు చేయడంతో కోతకోటకు చెందిన ఫైర్ ఇంజన్ రావడంతో సమస్య సదుమరిగింది.. పాడి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు తెలియజేయడం జరిగినది.....

# భద్రాచలం వాహన తనిఖీ లో పట్టుబడ్డ ఎండు గంజాయి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,**
ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి మరియు అసిస్టెంట్ కమిషనర్ గణేష్ మరియు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కే తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సిహెచ్ శ్రీనివాస్ మరియు సిబ్బంది కూనవరం రోడ్డులోని ఆర్టిఏ ఆఫీస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బజాజ్ పల్సర్ బైక్ మీద (02) కేజీస్ ఎండు గంజాయి తరలిస్తున్న అరవింద్ మరియు వేణు హైదరాబాద్ వాసులు పట్టు బడునారు వీరి వద్ద రెండు సెల్ ఫోన్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి తనిఖీల లో హెడ్ కానిస్టేబుల్ కరీం , బాలు మరియు కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, విజయ్, హనుమంతరావు, ఉపేందర్ ఉన్నారు.



# చర్ల మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని ఆధునికరించాలి.









**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,**
చర్ల మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం పక్కన గ్రామపంచాయతీ ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి గ్రంథాలయాన్ని యువ నాయకులు సందర్శించి గ్రంథాలయంలో ఉన్న సమస్యలను అలాగే గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను, గ్రంథాలయ ఆవరణలో గల వేదికను, అలాగే గ్రంథాలయ పరిసరాలను పరిశీలించారు. అలాగే రాష్ట్రంలో రానున్న జాబ్ క్యాలెండర్ అనుగుణంగా అన్ని రకాల ఉద్యోగ నోటిఫికేషన్ల కు ఉపయోగపడే విధంగా అధునాతన పుస్తకాలను కొత్త ఎడిషన్ పుస్తకాలను అందుబాటులోకి తేవాలని గ్రంథాలయం లో ఉన్నటువంటి అన్ని పుస్తకాలను మార్చి వాటి స్థానంలో నూతన పుస్తకాలను,అలాగే ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగా నియామక పరీక్షలు ఆన్ లైన్ లో జరుగుతూ ఉండగా వాటి ప్రాక్టీస్ నిమిత్తం గ్రంథాలయం లో కొన్ని కంప్యూటర్లు అందుబాటులోకి తీసుకొచ్చి అలాగే ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అలాగే గ్రంథాలయం పరిసరాలను ఎల్లప్పుడూ గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షిస్తూ పచ్చదనం తో మంచి వాతావరణం అందించాలని అలాగే గ్రంథాలయం బయట ఉన్న వేదికకు కూడా మరమ్మతులు జరిపించి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతూ మంచి కార్యక్రమాలు నిర్వహించాలని యువ నాయకులు చర్ల మండల తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. అలాగే ఈ విషయం ను స్థానిక ఎమ్మెల్యే మరియు ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకువెళ్లి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని యువ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, గుగులోత్ బాబు, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ మరియు భద్రాచలం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొడుతురి ప్రేమ్ సాయి పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ ను ఓడించండి

- ప్రజాశాంతి పార్టీ తో గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు
- వంద రోజుల్లో గ్రామ అభివృద్ధి
- ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో అభివృద్ధి శూన్యం
- ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్త క్యాంపియన్లు
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం డిసెంబర్ 19**: త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలని, ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు కేటాయిస్తూ వంద రోజుల్లో ఆ గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ అన్నారు.
ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేశ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు.
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన అభివృద్ధికి దూరంగా కొనసాగుతు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అవినీతి పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి సాగనంపారని ఆరోపించారు.
ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా భద్రాచలం నుంచి ఖమ్మం దాకా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు కనిపించలేదని, దోచుకోవటం దాచుకోవటమే వారికి పనిగా మారిందని దుయ్యబట్టారు.
ప్రజలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగులు బడ్జెట్ గా ఉన్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచే గ్రామ సర్పంచ్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం క్యాంప్యాన్లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల నుంచి డబ్బును సేకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, తాగునీరు విద్యా ,వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.
రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ప్రజాశాంతి పార్టీని ఆదరించి పెద్ద ఎత్తున చేరికలు చేపట్టాలని డాక్టర్ కె ఏ పాల్ పిలుపునిచ్చారు.

# నేడు రేపు ఇల్లందులో సిపిఎం జిల్లా మహాసభలు

- జిల్లా సమగ్ర అభివృద్ధికై భవిష్యత్తు పోరాటాల రూపకల్పన
- ప్రజా సమస్యలపై మహాసభలో పలు తీర్మానాలు
- విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య





**భద్రాద్రి కొత్తగూడెం సీకే న్యూస్** నేడు రేపు ఇల్లందు పట్టణంలో సిపిఎం జిల్లా మూడవ మహాసభలు జరుగునున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య వెల్లడించారు.స్థానిక మంచికంటి భవన్లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు ఇల్లందు పట్టణంలో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని, గ్రామ శాఖ మొదలుకొని అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఇల్లందు పట్టణంలో రెండు రోజులపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మరియు రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని ,మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలు సమీక్షించుకొని భవిష్యత్తులో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన పోరాటాల రూపకల్పన చేయడానికి మహాసభలు వేదిక కానున్నాయని ఆయన తెలిపారు.ప్రత్యేకించి జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ద్వారా మన జిల్లాలో ఉన్న పంటలకు నీరు అందించే విధంగా జిల్లా మంత్రులు ఆలోచించడం లేదని జిల్లాకు అన్యాయం జరుగుతుందని దీనిని మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక జిల్లాగా కూడా ఉందని అందుకని జిల్లాలో ఉన్న సింగరేణి కేటీపీఎస్ బి టి పి ఎస్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో రోజురోజుకు ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతుందని పాలకుల విధానాలే దీనికి కారణమని ఆయన విమర్శించారు. జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయని మైలారంలో రాగిగనులు ఫ్యాక్టరీ ఫుడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు,నూతన బొగ్గు బావులు ఏర్పాటు చేస్తే జిల్లాల యువతకు ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉందని వీటి కోసం భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామ వార్డు సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాలకుల విధానాల ఫలితంగా జిల్లా అభివృద్ధి కొంటుపడుతుందని అభివృద్ధి చేస్తామని ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నారు తప్ప ఆచరణలో అభివృద్ధి కనపడడం లేదని ఆయన ఆరోపించారు నూతనంగా ప్రతిపాదించిన విమానాశ్రయం కూడా గతంలో అనేకసార్లు పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యారని అలా కాకుండా ఆచరణలో విమానాశ్రయం నిర్మాణానికి ప్రభుత్వం తగిన చొరవ చూపించాలని తద్వారా జిల్లా అభివృద్ధి అవుతుందని ఆయన సూచించారు. వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాల చూపు ఈ జిల్లా వైపు మరలచే దానికోసం భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవుతామని ఇల్లందులో రెండు రోజులపాటు జరిగే జిల్లా మహాసభల్లో జిల్లా అభివృద్ధికి అవసరమైన తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాల రూపకల్పన జరుగుతుందని ఆయన తెలియజేశారు ప్రజా సమస్యల ఎజెండాగా మహాసభ లో చర్చ ఉంటుందని అన్నారు. మహాసభకు జిల్లాలో ఉన్న మండలాల నుండి నాలుగు వందల మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులు హాజరవుతారని,
మహాసభలు జయప్రదానికి సహకరిస్తున్న ప్రజలకు మేధావులకు సిపిఎం శ్రేయోభిలాషులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు లిక్కి బాలరాజు, కే.బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,భూక్య రమేష్ పాల్గొన్నారు.

# నా ఫిజిక్ ఫిట్‌కి రహస్యం ఇదే..!



తెలుగు ప్రేక్షకులకు ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి మెల్లమెల్లగా టాలీవుడ్‌లోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని దూసుకు పోతుంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఇటీవల బ్యాక్ టు బ్యాక్ లక్కీ భాస్కర్, మట్కా, మెకానిక్ రాకీ సినిమాల్లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ ఏడాదిలో ఈమె నటించిన ఆరు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో లక్కీ భాస్కర్ భారీ విజయాన్ని సొంతం చేసుకోగా ఇతర సినిమాల్లో కొన్ని పర్వాలేదు అనిపిస్తే కొన్ని సినిమాలు ఫ్లాప్ అయ్యాయి.

ఈ ఏడాదిలో వరుసగా ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు వచ్చే ఏడాదిలోనూ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసేందుకు కమిట్ అయ్యింది. సన్నగా నాజూకుగా ఉండే ఈ అమ్మడు చాలా అందంగా కనిపిస్తూ ఉంటుంది. మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడి ఫిట్‌నెస్ గురించి, ఫిజిక్ గురించి అంతా మాట్లాడుకుంటూ ఉంటారు. సోషల్ మీడియాలో ఈమెకి ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకు కారణం ఆమె అందం అనడంలో సందేహం లేదు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన యొక్క అందం, ముఖ్యంగా ఫిజికల్ ఫిట్‌నెస్‌కి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... ఎక్కువ శాతం మంది నా ఫిట్‌నెస్ గురించి మాట్లాడుతూ ఉంటారు. నా ఫిట్‌నెస్‌కి నూరు శాతం నా తండ్రి కారణం. ఆయన చిన్నప్పటి నుంచి నన్ను ఆటల్లో ప్రోత్సహించారు. నా వెంట ఉండి స్పోర్ట్స్ లో ట్రైనింగ్ ఇప్పించారు. అందుకే నేను స్విమ్మింగ్, బ్యాడ్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌గా చాలా మ్యాచ్‌ల్లో ఆడాను అంది. ఒక స్పోర్ట్స్ పర్సన్‌ని కనుక సహజంగానే నేను ఫిట్‌గా ఉండేందుకు వర్కౌట్లు ఎక్కువ చేసే దాన్ని, ఇప్పుడు కూడా అదే అలవాటుతో రెగ్యులర్‌గా తాను ఫిట్‌నెస్ కోసం తాను ఎక్కువగా వర్కౌట్‌లు చేస్తూ ఉంటాను అంది. అందుకే తాను ఇంత ఫిట్‌గా ఉన్నాను అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. వెంకటేష్ హీరోగా రూపొందుతున్న ఆ సినిమాలో మీనాక్షి చౌదరి కీలక పాత్రలో కనిపించబోతున్నారు. సంక్రాంతి నుంచి ఈ అమ్మడి సందడి మొదలు పెట్టబోతుంది. వచ్చే ఏడాదిలో ఈ ఏడాది కంటే ఎక్కువ సినిమాలను చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.



## ట్రెండీ లుక్స్‌పై షానయా కపూర్‌కి చాలా ఇష్టం



## ఆషికా రంగనాథ్ లేటెస్ట్ గ్లామరస్ షూట్



## అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో స్టన్ అయ్యేలా..

[illegible] మారింది. ఈ సారి బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో సొగసును మెరిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. "బ్లాక్ లవ్%ొ%" అనే క్యాప్షన్ తో తన ఫోటోలను షేర్ చేయగా, నెటిజన్లు ఇన్‌స్టాగ్రామ్ ను కామెంట్లతో ముంచెత్తారు. ఈ గ్లామర్ ఫోటోల ద్వారా అనన్య తనలోని స్టైలిష్ మరియు ఎలిగెంట్ లుక్స్ ని అందరికీ పరిచయం చేసింది. అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉన్న ఈ పిక్స్ ఫ్యాషన్ ప్రియులను స్టన్ అయ్యేలా చేశాయి. సింపుల్ మరియు క్లాసి జ్యూయల్రీతో తన లుక్ ను మరింత ఎలివేట్ చేసింది. చోకర్ నెక్లెస్, ట్రెడిషనల్ ఇయర్ రింగ్స్ తో తన లుక్ కు ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ లుక్ లో అనన్యకు వచ్చిన స్పందన చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ ఎంపికలలో ఉన్న విశిష్టత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే వేలకు పైగా లైక్స్ మరియు కామెంట్స్ తో వైరల్ అయ్యాయి. "నువ్వు కూడా గ్లామర్ డోస్ తో షాక్ ఇచ్చేస్తున్నావు" అంటూ ఒక కామెంట్ ఉండగా, మరికొంతమంది ఆమె అందంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అనన్య నాగళ్ల పట్ల అభిమానుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే, ఆమె కెరీర్ లో ఈ గ్లామర్ లుక్ ఒక కొత్త అధ్యాయం లాంటిదని చెప్పవచ్చు. అనన్య తన సినిమా కెరీర్ లో మోస్ట్ లీ పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ పై దృష్టి సారించినప్పటికీ, ఈ విధంగా గ్లామర్ పిక్స్ తో కూడా సర్‌ప్రైజ్ చేయడం చూస్తుంటే, అభిమానుల అంచనాలను పెంచుతోందని చెప్పాలి. ఇటీవల 'పొట్టేల్' సినిమా విడుదలతో పాటు ఈ గ్లామర్ లుక్ తో ఆమె పేరు మరింతగా వెలుగులోకి వచ్చింది. మరి రాబోయే రోజుల్లో అమ్మడు ఎలాంటి పాత్రలను సెలెక్ట్ చేసుకుంటుందో చూడాలి.